క్లుప్తంగా

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గోవిందు శాంతవ్వ, జనగామ తిరుపతిరావు కుటుంబాలను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ పరామర్శించారు. ఆయనతో ఎంపీపీ కొక్కుల కీర్తి, శ్రీహరి, లక్ష్మణ్, సురేష్, ప్రభాకర్‌రావు, వెంకటరామ రావు, రాజు, రాజేశ్వర్‌రావు, మల్లేశం, మనేశం , రాజమౌళి, విద్యాసాగర్, రాజు పాల్గొన్నారు.

రేపల్లె వాడలో నోములు



నోము ఆచరిస్తున్న భక్తులు

హుస్నాబాద్: సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణంలోని రిటైర్డ్ టీచర్ చంద్రమౌళి నివాసంలో ఆదివారం రేపల్లెవాడ నోమును నోముకున్నారు. మహిళలు తెచ్చిన దాదాపు 150 కలషాలల్లో కవ్వంతో చల్లను చిలికి శ్రీ కృష్ణుడికి ఇష్టమైన వెన్నను నైవేద్యంగా సమర్పించి, రేపల్లెవాడ నోమును భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ కృష్ణుడి పాటలు పాడుతూ మహిళలు నృత్యాలు చేశారు. సంక్రాంతి పండగ రోజు ఇలాంటి వ్రతం చేస్తే మంచి జరగడంతో పాటు శ్రీ కృష్ణుడు ఇంటికి నడిచివస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకం.

మంత్రిని కలిసిన గౌడ కులస్తులు



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో గౌడ కులస్తులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడ శివారులోని హరిత హోటల్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చింతల సాయిబాబా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించారు. గౌడ కులస్తుల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధచూపాలని వారు మంత్రిని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ధర్నా

చిన్నకోదూరు(సిద్దిపేట): విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు, రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పెద్దకోదూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్‌సీ, ఆర్టిజన్ చాలా కీలకమన్నారు. పోరాటాలు చేసి పీఆర్‌సీ సాధించుకుందామన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై యూనియన్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఎస్‌ఈ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు విద్యుత్ ఉద్యోగులు, మీటర్ రీడర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామ్‌రెడ్డి, నరేష్, శ్రీనివాస్, కృష్ణ, రాజేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ నాయకులు, బయ్యారం మాజీ ఎంపీటీసీ నర్సింలు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ పరుగులు పెట్టిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలను శ్రీకారం చుడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగిస్తామని, రోడ్లకు మరమ్మతులు చేపడతామని అన్నారు.

భాషా పండితులకు న్యాయం చేయాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): భాషా పండితుల అప్‌గ్రెడేషన్ పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని అప్‌గ్రెడేషన్ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సమావేశమై మాట్లాడారు. కమిటీ నాయకులు బద్దిరాజు, భైరారెడ్డి తదితరులు మాట్లాడుతూ కోర్టు కేసుల కారణంగా తమను పక్కన పెట్టడం సరికాదన్నారు. తెలుగు మహాసభల సమయంలో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం తెలుగు పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో చంద్రకాంత్, భాస్కర్, బషీర్, బిక్షపతి, రమేశ్, లింగం, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



ములుగు(గజ్వేల్): మామిడ్యాల కాలనీలో..



చిన్నకోదూరు(సిద్దిపేట): నవధాన్యాలు, కూరగాయలతో వేసిన ముగ్గు



దుబ్బాక: తిరుమలాపూర్ గ్రామంలో..

ఘనంగా సంక్రాంతి వేడుకలు

బెజ్జంకి(సిద్దిపేట): జిల్లాలో సంక్రాంతి వేడుకలను ఆది, సోమవారాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టారు. నవధాన్యాలను పేర్చి వేడుకలు చేసుకున్నారు. ఇంటింటా పిండి వంటలు ఘుమఘుమలు, చిన్నారుల పతంగుల జోరుతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. తోటపల్లిలో పతంగుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి సర్పంచ్ నర్సింగారావు బహుమతులను అందజేశారు.

చిన్నకోదూరు(సిద్దిపేట): సంక్రాంతి సంబురాలను మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం ఇళ్ల ముందు వాకిళ్లలో వివిధ రంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ప్రతిష్ఠించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఘనంగా సంక్రాంతి, కనుమ పండగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాలే, గృహాల్లో నోములు, వ్రతాలు చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపారు.

ములుగు(గజ్వేల్): ములుగు మండలంలో ఆదివారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. పర్వదినం పురస్కరించుకుని ఇంటి ఆవరణలను ముగ్గులతో తీర్చిదిద్దారు. వేకువజామునే మహిళలు పండుగ వేడుకలలో నిమగ్నమయ్యారు. ఇండ్ల ముందర రంగురంగుల ముగ్గులు కొలువుదీరాయి.

దుబ్బాక: దుబ్బాక, దౌల్తాబాద్, రాయపోల్ మండల పరిధిలోని సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలంలో ఆదివారం సంక్రాంతి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగా ఇంటి ఆవరణలు రంగురంగుల ముగ్గులతో కొలువుదీరాయి.

మిరుదొడ్డి(దుబ్బాక): మండలంలోని ఆదివారం జరిగిన సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. చెప్యాల శివారులో వెలసిప సోమేశ్వర స్వామి గుట్ట జాతర, వీరారెడ్డిపల్లి జంగపల్లి శివారులోని మల్లన్న బండ జాతరలకు భక్తులు తరలివెళ్లారు.



చిన్నకోదూరు(సిద్దిపేట): చిన్నకోదూరులో ఓ ఇంటి ముందు వేసిన ముగ్గు



వర్గల్(గజ్వేల్): గౌరారంలో..



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట పట్టణంలో..



దుబ్బాకలో..

వైభవంగా మల్లన్న బండ జాతర

మిరుదొడ్డి(దుబ్బాక): సంక్రాంతి పర్వదినం సందర్భంగా అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి జంగపల్లి శివారులో వెలసిన మల్లన్న బండపై ఆదివారం జరిగిన జాతర భక్త జనంతో నిండిపోయింది. ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బండ చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు డప్పు చప్పుళ్ళు, పోతరాజుల నృత్యాల నడుమ బండ్ల బోనాలను బండపై నున్న స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పుట్ట గుండాన్ని దర్శించుకున్న భక్తులు బాటిళ్ళు, క్యాన్లతో నీటిని తీసుకెళ్ళారు. గుండంలో నీటిని పొలాల్లో చల్లుకుంటే మంచి దిగుబడి వస్తుందని రైతులు విశ్వాసం. జాతరలో దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి వేరు వేరుగా పాల్గొని, స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వారితో ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీలింగం, దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ సమిల భాస్కరాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం పాల్గొన్నారు.



జాతరలో బండ్ల బోనాలను ఊరేగిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న సారయ్య

రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మేలు

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని ఆయా గ్రామాల గుండా చేపట్టనున్నట రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఏఎంసీ చైర్మన్ సారయ్య, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్‌ఫామ్ ఫార్మర్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి అన్నారు. నంగునూరు మండలం అక్కేనపల్లి, గట్లమల్యాల, సిద్దన్నపేట, ఖానాపూర్, పాలమాకుల, రాంపూర్ గ్రామాల మీదుగా ఉన్న మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చేందుకు నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రమేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పురేందర్, కుమారస్వామి, భిక్షపతి, వేణుచక్రవర్తి, పరమేశ్వర్, అయిలయ్య, రాజుగౌడ్, వెంకట్, వేణు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ పరీక్షలు

సిద్దిపేటఎడ్యుకేషన్: జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ యువ కేంద్రంలో ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో చిన్నారులకు ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలను నిర్వహించారు. గెలుపొందిన వారికి వాలీబాల్ యూత్ అసోసియేషన్ సహకారంతో బహుమతులను అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గుండి ప్రవీణ్, హ్యాండ్‌బాల్ కోచ్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో క్యాంప్‌లు ఇలా..

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో ఈ నెల 18 నుంచి మార్చి 24వ తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. వార్డుల వారీగా నిర్వహించే క్యాంపుల తేదీలను మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య విడుదల చేశారు. ఈ నెల 18న 11వ వార్డుల్లో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని 19వ తేదీన ప్రారంభిస్తామని తెలిపారు.

వార్డు	నెల	తేదీ	వార్డు	నెల	తేదీ
1	జనవరి	18 -24	11	జనవరి	18 - 23
2	జనవరి	25 -1(ఫిబ్రవరి)	12	జనవరి	24 -30
3	ఫిబ్రవరి	2- 8	13	జనవరి	31 - 3(ఫిబ్రవరి)
4	ఫిబ్రవరి	9 -15	14	ఫిబ్రవరి	6 -9
5	ఫిబ్రవరి	16-21	15	ఫిబ్రవరి	10-16
6	ఫిబ్రవరి	22-27	16	ఫిబ్రవరి	17- 22
7	ఫిబ్రవరి	28-6 (మార్చి)	17	ఫిబ్రవరి	23 - 1(మార్చి)
8	మార్చి	8 - 13	18	మార్చి	2 -13
9	మార్చి	14 -17	19	మార్చి	14 - 20
10	మార్చి	20 -24	20	మార్చి	21 -28

సంక్షిప్త వార్తలు

◆ **జన్మదిన వేడుకలు**



బెజ్జంకి(సిద్దిపేట): బీఎస్‌పీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ సీఎం మాయావతి 67వ జన్మదిన వేడుకలను ఆదివారం బెజ్జంకిలో నిర్వహించారు. బీఎస్‌పీ మండల కన్వీనర్లు శ్రీనివాస్, తిరుపతి ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పర్శరాములు, బొనగిరి ప్రభాకర్, రాజమల్లు, రాజు, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటకమాన్: బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో మాయవతి జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఉమేష్, యాదగిరి, బాబు, అశోక్, కిరణ్, వేణు, మదు తదితరులు పాల్గొన్నారు.

◆ **గ్రామీణ క్రీడాకారులు రాణించాలి**

తొగుట(దుబ్బాక): మండలంలోని లింగపేట, ఎల్లారెడ్డిపేట, గుడికందుల గ్రామాల్లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం క్రీడాపోటీలు నిర్వహించారు. లింగంపేటలో క్రికెట్ పోటీలను సర్పంచ్ రేణుకా నర్సింలు, ఎల్లారెడ్డిపేటలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య, గుడికందులలో పీపీసీ మాజీ కార్యదర్శి హన్మాండ్లకాడి కిష్టారెడ్డిల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేత జట్లకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ సిరినేని గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత**

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన బండారి ఓజయ్యకు సీఎంఆర్ ఎఫ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ ఓజయ్య భార్య పద్మకు అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో మృతిచెందిన ఓజయ్యకు వైద్యం కోసం చేసిన ఖర్చులో కొంత మొత్తం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జగన్, పీఏసీఎస్ డైరెక్టర్ కమలాకర్, నాయకులు ప్రవీణ్, రవి, రామకృష్ణ, ఉదయ్, వేణు, సాయి, రాజు పాల్గొన్నారు.

◆ **ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

మద్దూరు(హుస్నాబాద్): అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నారాయణగౌడ్ వివరాల ప్రకారం దూల్మిట్ట మండలం బెక్కల్ గ్రామానికి చెందిన నరేష్ అనుమతి లేకుండా రెబర్తి గ్రామంలో ఇసుకను తరలిస్తున్నాడు. ఈ మేరకు దాడిచేసి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

◆ **విజేతలకు బహుమతులు**

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలంలో సంక్రాంతి పండగ సందర్భంగా శ్రీసాయి ట్రెడర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. పోటీల్లో భాగంగా మూడు జట్లు పాల్గొనగా విజయం సాధించిన ఈగర్స్ టీంకు సోమవారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు నక్క రాజు, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు తిరుపతి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

◆ **నేడు మండల సమావేశం**

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అనురాధ తెలిపారు. ఉదయం 11 గంటకు ఎంపీపీ తలారి కీర్తన అధ్యక్షతన సమావేశం ఉంటుందని, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

◆ **ఆపదలో అండగా**

దుబ్బాక: పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బిక్కునూరి ఈశ్వరయ్య అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందాడు. 15వ వార్డు కౌన్సిలర్ రామస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు.

◆ **కార్యవర్గం**

నంగునూరు(సిద్దిపేట): అంబేద్కర్ సర్కేట గ్రామ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గందమాల రఘురాములు, ఉపాధ్యక్షులుగా చిట్యాల తిరుపతి, నాగిని శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా మాంకాల రాజు, కార్యదర్శిగా లింగంపల్లి రాజు, కోశాధికారిగా లింగంపల్లి బుద్దిరాజు, కార్యవర్గ సభ్యులుగా యాదగిరి, రాజు, బాబు, లింగం, కనకయ్య, రాజరత్నం, యాదగిరి, కనకయ్య, కుమార్ ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.



భక్తులతో జాతరను తలపిస్తున్న అనంతపద్మనాభస్వామి ఆలయ పరిసరాలు

అనంత పద్మనాభునికి జన నీరాజనం

ములుగు(గజ్వేల్): ములుగు మండలం క్షీరసాగర్ గుహలో వెలసిన పద్మనాభస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. భారీగా తరలివచ్చిన భక్తజనంతో ఆలయం కిటకిటలాడింది. పద్మనాభుని మూలవిగ్రహానికి విశేష అభిషేకం జరిపి పూలమాలలతో అలంకరించారు. గుహలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుని భక్తులు తరించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు మహాప్రసాదం(భోజనం) ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సమన్వయకర్త, కేవీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి స్వాగతం పలికారు. వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్, ములుగు పీఏసీఎస్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు అంజిరెడ్డి, నరేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి మండల రైతు కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్ పాష స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ నర్సింగరావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తారక సురేష్ పాల్గొన్నారు.

కొత్తకొండకు తరలిన భక్తులు



ఎడ్ల బండ్లపై కొత్తకొండకు తరలివెళ్తున్న దృశ్యం

అక్కన్నపేట(హుస్నాబాద్): సంక్రాంతి పండగ సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర ఉత్సవాలకు అక్కన్నపేట మండలం జనగామ నుంచి భక్తులు ఎడ్ల బండ్లపై తరలి వెళ్లారు. గ్రామానికి చెందిన కొంతమంది ఏటా సంక్రాంతి రోజున ఎడ్ల బండ్లను అందంగా ముస్తాబు చేసి, గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగిస్తారు. వీరభద్ర స్వామికి ప్రతీకగా భావించే గ్రామానికి చెందిన కాసర్ల కొత్తకొండ, ఆయన కుమారుడితో కలిసి వీరభద్రుని దండకాలు చదువుతూ ఖడ్గాలు ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అర్పించే కానుకలను స్వీకరించి ఎడ్లబండ్లపై కొత్తకొండ జాతరకు వెళ్లి స్వామివారికి అర్పిస్తారు. అక్కడ ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షణ చేసి స్వామి వారిని దర్శంచుకుంటారు.

‘కంటి వెలుగు’పై ఇంటింటి ప్రచారం

చేర్యాల(సిద్దిపేట): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటివెలుగు 2వ విడత కార్యక్రమంపై సోమవారం పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూపరాణి ఇంటింటికి తిరిగి కంటి వెలుగుకు సంబంధించి కరపత్రాలను ప్రజలకు అందించారు. అలాగే 12వ వార్డులో వార్డు కౌన్సిలర్ సతీశ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఆర్పీ వినోద, ఆశవర్కర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

చిన్నకోదూరు(సిద్దిపేట): కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మాణిక్య రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్‌లు ముల్కల కనకరాజు, సదానందం గౌడ్ పేర్కొన్నారు. సోమవారం చిన్నకోదూరులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 18 నుంచి గ్రామాల వారీగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరాల్లో 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



చేర్యాల(సిద్దిపేట): ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి

సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాకరూరల్: కంటి వెలుగు కార్యక్రమం బుధవారం నుంచి మండలంలోని అప్పనపల్లి, ఆకారం, చిన్ననిజాంపేట గ్రామాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 టల వరకు కంటి పరీక్షలు నిర్వహించబడునని ఎంపీడీఓ భాస్కరశర్మ తెలిపారు. కంటి పరీక్ష కేంద్రానికి వచ్చే వారు ఆధార్‌కార్డు, లేదా రేషన్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు. కంటి పరీక్షలకు సంబంధించి ప్రతీ ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న వారికి క్రమ సంఖ్య పద్ధతిలో తేదీల వారీగా పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

కనుల పండువగా గోదా రంగనాథస్వామి కల్యాణం



గజ్వేల్‌లోని రామాలయంలో కల్యాణోత్సవంలో భక్తులు

గజ్వేల్‌రూరల్: శ్రీగోదా రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని గజ్వేల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ గోదా రంగనాథస్వామి కల్యాణం నిర్వహించగా, తిరుమల తిరుపతి దేవస్థాన ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి అనుమతితో అమరవాది వేంకట నరసింహాచార్య స్వామితో శ్రీగోదాదేవి వైభవ ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు సమీప గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసాచార్యులు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు.

గురువులను గౌరవించాలి

నంగునూరు(సిద్దిపేట): జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్దులు నేర్పిన గురువులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని సీఎం మాజీ ఓఎస్‌డీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో 2002 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలో తీసుకున్న నిర్ణయం భవిషత్‌కు పునాదిగా మారుతుందన్నారు. నారాయణ్ ఖేడ్ ఆర్డీఓ అంబదాసు రాజేశ్వర్ మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా పుట్టిన ఊరు, చదువుకున్న బడిని మరువొద్దని, పేద విద్యార్థులకు తోచిన సాయం అందిచాలని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జయపాల్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నరసింహాస్వామి, కనకయ్య, బాలకిష్టారెడ్డి, శ్రీనాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

వైభవంగా పంచకల్యాణ నోములు



కల్యాణం నిర్వహిస్తున్న బ్రాహ్మణులు

చేర్యాల(సిద్దిపేట): సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పంచవటి పంచకల్యాణ నోముల మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గోదాదేవి, సీత, పార్వతీ, రుక్మిణి, తులసి కల్యాణం చేశారు. మహిళలు 108 కేజీల పసుపు, కుంకుమ, నువ్వులు, బెల్లం, బియ్యంతో నోము, పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ ప్రతినిధి తాటిపల్లి ఆంజనేయులు, ఆర్యవైశ్యసంఘ పట్టణ అధ్యక్షుడు నీల శివకుమార్, యువజన విభాగం అధ్యక్షుడు ఐత సంపత్‌కుమార్, సంఘం ప్రతినిధులు గందె నర్సింహులు, నాగరాజు, జగన్నాథం, లక్ష్మణ్, రమేష్, విజయ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

ఆలయంలో సౌకర్యాలు కల్పించాలి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలని బీజేపీ, సీపీఎం నాయకులు బూర్గు సురేష్, శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సోమవారం ఆలయానికి వచ్చిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌ను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందించారు. దర్శనానికి వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాడురి రవీందర్, సనాది భాస్కర్, ఉల్లంపల్లి సాయిలు, బక్కెల్లి బాలకిషన్, బీజేపీ నాయకులు దండ్యాల వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు